

**యువతే లక్ష్యం.. కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం.**

**- కల్హేర్ యూత్ కాంగ్రెస్‌కు కొత్త సారథి.బి మచ్చేందర్.**

**కల్హేర్, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి:** కల్హేర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బి. మచ్చేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

వివరాలు 2లో





# 2029 నాటికి మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తెలంగాణ

## - యువత మత్తుకు దూరంగా ఉండాలి: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా






**మెదక్ (ప్రజాజ్యోతి)**

మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా యువత సమష్టిగా కృషి చేయాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. 2029 కంటే ముందే రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకు రావాలని సూచించారు.మంగళవారం మెదక్‌లో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్' యువజన, విద్యార్థుల ర్యాలీని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. కార్యక్రమానికి ఎంపీ రఘునందన్ రావు, మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తదితరులు హాజరై గవర్నర్‌కు స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

వివరాలు 2లో








# మునిసిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

## - 15 సెలవులు పండగ సెలవులు ఇవ్వాలి ఏఐటీయూసీ డిమాండ్

## - మునిసిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని

## మునిసిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

**జహీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి న్యూస్)**

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికు లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వఇంచి మేనేజర్ శ్రీనివాస్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం పల్లి జైపాల్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వెంకట రాజాం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే నర్సింలు పాల్గొన్నారు. మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విప్లమయ్యా రని కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని కార్మికులకు రావలసిన హక్కుల్ని హరిస్తున్నారని ప్రభుత్వ జీవోల్ని తుంగలో తొక్కి అధికారులు కార్మికుల కష్టాన్ని కాజేస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారికి సబ్బులు నూనెలు చెప్పులు యూనిఫామ్స్ ఇవ్వాలని అదేవిధంగా కార్మికులకు సంవత్స రానికి 15 సెలవులు మంజూరు చేయాలని 8 పండగ సెలవులు ఇవ్వాలని కార్మికులకు పర్మనెంట్ చేయాలని గత ప్రభుత్వం తేదీ 11- 6 -2021 జీవో ఎంఎస్ నెంబర్ 68 నీ 30% వేతనాలు పెంచుతూ విడుదల చేయడం జరిగింది. 2022 సంవత్సరంలో మరొకసారి కార్మికులకు వెయ్యి రూపాయలు మేడే సందర్భంగా పెరగడం జరిగింది 16.600 లు స్కిల్ కార్మికులకు 20,500 లు హై స్కిల్డ్ కార్మికులకు 22,750 అన్ని విభాగాల్లోనే కార్మికులకు అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని మునిసిపాటిల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ వర్క్ ఇన్స్పెక్టర్. డ్రైవర్స్. వాటర్ సప్లై వర్కర్స్ లకు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ తేదీ 12-06-2026 రోజు జీవో ఆర్టీ నెంబర్ 1181ని వేతనాలను తగ్గిస్తూ విడుదల చేయడం జరిగింది. ఈ యొక్క జీవోని రద్దు చేయాలి యధావిధిగా పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికు లకు సిడిఎమ్మె కమిషనర్ తేదీ 17-08-2026. రోజు రాష్ట్రంలోని కార్మికులందరికీ అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి 15




క్యాజువల్ సెలవులు 8 జాతీయ పండుగ సెలవులు వారానికి ఒక వీక్లీ ఆఫ్ అమలు చేస్తామని సర్కులర్ నెంబర్ 1036113/ 2026/ జిటు విడుదల చేయడం జరిగింది. ఈ యొక్క సర్కులర్ ప్రకారం కార్మిక చట్టాల ప్రకారం అమలు చేయాలని ఆయన అన్నారు లేనిపక్షంలో సిడిఎంఏ కార్యాలయాన్ని ముట్ట డిస్తామని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎం నర్సింలు, శేఖర్, రమేష్అ, జయ్, నరేష్. చరణ్, గణేష్, కుమార్, రియాజ్, స్వరాజ్, ముజీబ్, గౌస్, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువతే లక్ష్యం.. కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం. కల్వైర్ యూత్ కాంగ్రెస్‌కు కొత్త సారథి.బి మచ్చేందర్.

మొదటిపేజీ తరువాయి

యువత సమస్యల పరిష్కారంతో పాటు విద్య, ఉద్యోగ అవకాశాల సాధన కోసం నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మచ్చేందర్ తెలిపారు.



## 2029 నాటికి మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని గవర్నర్ కోరారు.







యువత భవిష్యత్తును కాపాడేందుకు మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని ఆయన సూచించారు. హిమాచల్ ప్రదేశ్ మధ్య ప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్గా పనిచేసిన సమయంలో మీడియా నుంచి మంచి సహకారం లభించిందని గుర్తు చేశారు గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల తెలంగాణలో ను మీడియా అదే విధంగా సహకరించి నషా రహిత సమాజ నిర్మాణంలో కావాలని కోరారు అభివృద్ధి చెందుతున్న దేశాలు డ్రగ్స్ కు బానిసలు అయిన యువత చెడు మార్గాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని యువతను కాపాడటం ద్వారా దేశ భవిష్యత్తును కాపాడినట్లు అవుతుందని గవర్నర్ అన్నారు. యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "నశా ముత్తు భారత్" లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా అధికారులు మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రేణుకా మాతా చల్లంగా చూడు....

## - తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి....

## - పాడి, పంటలు చల్లంగా చూడాలి...

## - పాలట జయశ్రీ దుర్గ ప్రసాద్ గౌడ్....





**మెదక్ /కొల్చారం, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):-**

ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని పాలట జయశ్రీ దుర్గ ప్రసాద్ గౌడ్ దంపతులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము ఆనంతరం మొదటి మంగళవారం నాడు కొల్చారం గ్రామానికి చెందిన పాలట జయశ్రీ దుర్గ ప్రసాద్ గౌడ్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ మంత్రో చ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, రామకృష్ణ గౌడ్,అశోక్ గౌడ్, రామాగౌడ్,కృష్ణ గౌడ్ (కిట్టు) చౌరిగారి చిన్న రాములు,ఆర్కేల నాగరాజు , సంజీవ్ రావు,రాజి రెడ్డి,సుధాకర్ గౌడ్,పాంఢ్ర శ్రీనివాస్, సుదర్శన్,పాపగౌడ్,శివ కుమార్ గౌడ్, నారాయ ణగౌడ్,సత్యనారాయణ,కుమ్మరి నాగరాజు, మ్యాదరి సత్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఇద్దరు టీచర్లకు ఘనత

## గైడ్ టీచర్‌గా అర్చన, స్కౌట్ మాస్టర్‌గా మహమ్మద్ ఖదీర్ పాషా

## టీచర్ల విజయంపై హెచ్ఎం సాంబయ్య ప్రత్యేక అభినందనలు



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 06:**

విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవితానికి అవసరమైన నైపుణ్యాలను అందించడంలో భాగంగా వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ పొందడం విశేషంగా నిలిచింది.
పాఠశాలకు చెందిన అర్చన, మహమ్మద్ ఖదీర్ పాషా స్కౌట్స్ అండ్ గైడ్స్ బేసిక్ ట్రైనింగ్‌లో పాల్గొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. అర్చన గైడ్ టీచర్‌గా, మహమ్మద్ ఖదీర్ పాషా స్కౌట్ మాస్టర్‌గా శిక్షణ పొందారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులను స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాల్లో భాగస్వాములను చేయడం, వారిలో సేవా దృక్పథాన్ని పెంచడం, క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన అంశాలపై అవగాహన పొందారు.శిక్షణ పూర్తిచేసిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యాధికారి రాజు, ఏఎంఒ సుదర్శన్ మూర్తి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం, ఇతరులకు సహాయపడే మనస్తత్వాన్ని అలవర్చుకోవడం, బృందంగా పనిచేయడం, కష్టసమయాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం వంటి లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఉపాధ్యాయులు శిక్షణ పూర్తి చేయడంతో పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఏర్పడింది. శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నిరంతరం మార్గదర్శకత్వం అందించనున్నారు.

---

# డెకరేషన్ యూనియన్ అధ్యక్షుడిగా దర్గా వీరేశం

## - ప్రధాన కార్యదర్శిగా అనిల్,వినోద్.. - నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**జిన్నారం(ప్రజాజ్యోతి)**

జిన్నారం, గుమ్మడిదల మండలాల పరిధిలో శుభకార్యాలు, వివాహాలు, ఇతర వేడుకలకు డెకరేషన్ సేవలు అందించే కార్మికులు, నిర్వాహకులతో కూడిన డెకరేషన్ యూనియన్‌కు నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు మండలాల పరిధిలో డెకరేషన్ రంగంలో పనిచేస్తున్న సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.యూనియన్ అధ్యక్షుడిగా దర్గా వీరేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అనిల్ వినోద్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సత్తి శ్రీశైలం, కోశాధికారిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా నీరుడు శ్రీనివాస్, నర్సింహులు, సత్తి,మోహన్, కృష్ణ తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో డెకరేషన్ రంగంలో పనిచేస్తున్న వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ సభ్యుల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు, శుభకార్యాల నిర్వాహకులకు నాణ్యమైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.డెకరేషన్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు, నిర్వాహకుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సభ్యుల మధ్య సమన్వయం పెంచి, వృత్తిపరమైన సమస్యలను చర్చించి పరిష్కరించుకునేలా యూనియన్‌ను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికతో డెకరేషన్ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తరించాలి

## - గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల



**మెదక్ (ప్రజాజ్యోతి)**





నూతనంగా ఏర్పడిన మెదక్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ రెడ్‌క్రాస్ ప్రతినిధులతో కొద్దిసేపు ముచ్చటించి, వారి స్వాగతాన్ని స్వీకరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలను మరింత








విస్తరించి ప్రజలకు చేరువ చేయాలని గవర్నర్ సూచించారు. ముఖ్యంగా ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ అందిస్తున్న సేవలను కొనసాగించాలని, ప్రజల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని ఆయన సూచించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు కూడా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సహాయం అందించారు. ప్రజా సేవలో రెడ్‌క్రాస్ సొసైటీ మరింత చురుగ్గా పనిచేయాలని గవర్నర్ సూచించడం పట్ల రెడ్‌క్రాస్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

---



# సొంత నిధులతో కాలనీకి రహదారి వేయించిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్

## - సంజీవన్‌రావుపేట తోట చివరి కాలనీ వాసుల ఇబ్బందులకు పరిష్కారం

**నారాయణఖేడ్, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి:**

నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట గ్రామంలోని తోట చివరి





కాలనీలో నెలకొన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. చాలా కాలంగా సరైన రహదారి సౌకర్యం లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి బురదమయంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. కాలనీ రహదారి సమస్యను పలుమార్లు సంబంధితుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్ స్పందించి, కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తన సొంత నిధులతో రహదారి పనులు చేపట్టారు. రహదారి సౌకర్యం లేని ప్రాంతాల్లో కొత్తగా రోడ్డు వేయించడంతో పాటు అవసరమైన చోట్ల మరమ్మతులు చేయించారు. దీంతో తోట చివరి కాలనీకి రాకపోకలు సులభతరమయ్యాయి. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యను గుర్తించి, తన సొంత ఖర్చులతో రహదారి పనులు చేపట్టిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్‌ను కాలనీవాసులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

ప్రజాజ్యోతి

బుధవారం 07 అక్టోబర్ 2026

# సిగరెట్ ఊదేస్తున్నారు ?

## - సిగరెట్లకు బానిసవుతున్న విద్యార్థులు, యువత- వాడవాడలా స్మోకింగ్ జోన్లు

## - పేరుకే కోప్టా చట్టం... అమలు మాత్రం శూన్యం- విద్యా సంస్థలకు దగ్గరలో సిగరెట్ల అమ్మకాలు

## - పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు- ఆస్పత్రుల పాలవుతున్న యువత

## - ఆందోళనలో విద్యార్థుల, యువత తల్లిదండ్రులు- అధికారులు అరికట్టాలని విజ్ఞప్తి

**కొల్చారం, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):-**

సిగరెట్ తాగడం వల్ల అనారోగ్యబారిన పడతామని ఆరోగ్యనిపుణులు చెబుతున్నా కొందరు వ్యక్తులు దాని వ్యసనాన్ని మానుకోలేకపోతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం సిగరెట్ కు అలవాటు పడడం ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది. చేగుంట మండల పరిధిలో గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాల పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కోప్టా చట్టం ప్రకారం స్కూల్ కు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కొల్చారం, ఫిబ్రవరి23(అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం వివిధ గ్రామాల పాఠశాలలో ఏ బడి, గుడి, కాలేజీ, గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాలు, పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి, ఛాయ్ బంకులలో ఒకే దగ్గర కూర్చుని సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. పెద్దలు హెచ్చరించినా వినడం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్స్ చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది. సిగరెట్ తాగడం వల్ల విద్యార్థి దశలోనే ఆరోగ్యం క్షీణించి ఏమి చేయలేని స్థితిలోకి వెళుతున్నారు.

**విద్యార్థుల్లో పెరుగుతున్న ధూమపానం :**

18 ఏళ్లు దాటిన యువకుల్లోనే ఎక్కువగా కనిపించిన సిగరెట్ అలవాటు ఇప్పుడు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు స్టైల్ గా సినిమా హీరో లాగ రోడ్ల వెంబడి తాగడం ఈ మధ్య ఫ్యాషన్ గా మారింది. టీ దుకాణాలలో, గల్లీ కొట్టులలో ఒక్కో సిగరెట్ పీస్ గా అమ్మడంతో ఫ్రెండ్ తో ట్రై చేద్దాం అనే భావన ఇలా చిన్న చిన్న కారణాలే పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. సిగరెట్ తాగుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. ఒకవైపు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నా, దీనిపై పట్టించుకునే అధికారులెవరూ కనిపించడం లేదు.

**పెరుగుతున్న క్యాన్సర్ కేసులు :**

రోజుకు 4, 5 సిగరెట్లు తాగేవారిలో 10 ఏళ్లకు పైగా అలవాటు కొనసాగిన వారిలో లంగ్ క్యాన్సర్ తో పాటు, త్రోట్ క్యాన్సర్, హార్ట్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రులకు సైతం స్మోకింగ్ వల్ల వచ్చే కేసులు గత కొన్నేళ్లలో రెట్టింపయ్యాయని, చిన్న పిల్లలు పొగతాగడాన్ని అడ్డుకోకుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని వైద్యులు



హెచ్చరిస్తున్నారు. ధూమపానం చేసే వ్యక్తికి మాత్రమే కాకుండా అతని పక్కనున్న వారికి కూడా అనారోగ్యం క్యాన్సర్ బారిన పడే ప్రమాదం వెంటాడుతుంది. పిల్లల్లో ఆస్తమా, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు పెరిగిపోవడానికి ఇదే ప్రధాన కారణమని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**అధికారులు ఏం చేస్తున్నారు ? :**

పట్టణాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పే కోప్టా చట్టం పేరుకే ఉంది. సిగరెట్ అమ్మకానికి లైసెన్స్ లేదు. విద్యా సంస్థలకు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.సిగరెట్ ఊదేస్తున్నారు ?- సిగరెట్లకు బానిసవుతున్న విద్యార్థులు, యువత- వాడవాడలా స్మోకింగ్ జోన్లు- పేరుకే కోప్టా చట్టం... అమలు మాత్రం శూన్యం- విద్యా సంస్థలకు దగ్గరలో సిగరెట్ల అమ్మకాలు- పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు- ఆస్పత్రుల పాలవుతున్న యువత- ఆందోళనలో విద్యార్థుల, యువత తల్లిదండ్రులు- అధికారులు అరికట్టాలని విజ్ఞప్తిసిగరెట్ తాగడం వల్ల అనారోగ్యబారిన పడతామని ఆరోగ్యనిపుణులు చెబుతున్నా కొందరు వ్యక్తులు దాని వ్యసనాన్ని మానుకోలేకపోతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం సిగరెట్ కు అలవాటు పడడం ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది. చేగుంట మండల పరిధిలో గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాల పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కోప్టా చట్టం ప్రకారం స్కూల్ కు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కొల్చారం, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం వివిధ గ్రామాల పాఠశాలలో ఏ బడి, గుడి, కాలేజీ, గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాలు, పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి, ఛాయ్






బంకులలో ఒకే దగ్గర కూర్చుని సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. పెద్దలు హెచ్చరించినా వినడం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్స్ చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది. సిగరెట్ తాగడం వల్ల విద్యార్థి దశలోనే ఆరోగ్యం క్షీణించి ఏమి చేయలేని స్థితిలోకి వెళుతున్నారు.

**విద్యార్థుల్లో పెరుగుతున్న ధూమపానం :**

18 ఏళ్లు దాటిన యువకుల్లోనే ఎక్కువగా కనిపించిన సిగరెట్ అలవాటు ఇప్పుడు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు స్టైల్ గా సినిమా హీరో లాగ రోడ్ల వెంబడి తాగడం ఈ మధ్య ఫ్యాషన్ గా మారింది. టీ దుకాణాలలో, గల్లీ కొట్టులలో ఒక్కో సిగరెట్ పీస్ గా అమ్మడంతో ఫ్రెండ్ తో ట్రై చేద్దాం అనే భావన ఇలా చిన్న చిన్న కారణాలే పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. సిగరెట్ తాగుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. ఒకవైపు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నా, దీనిపై పట్టించుకునే అధికారులెవరూ కనిపించడం లేదు.

**పెరుగుతున్న క్యాన్సర్ కేసులు :**

రోజుకు 4, 5 సిగరెట్లు తాగేవారిలో 10 ఏళ్లకు పైగా అలవాటు కొనసాగిన వారిలో లంగ్ క్యాన్సర్ తో పాటు, త్రోట్ క్యాన్సర్, హార్ట్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రులకు సైతం స్మోకింగ్ వల్ల వచ్చే కేసులు గత కొన్నేళ్లలో రెట్టింపయ్యాయని, చిన్న పిల్లలు పొగతాగడాన్ని అడ్డుకోకుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ధూమపానం చేసే వ్యక్తికి మాత్రమే కాకుండా అతని పక్కనున్న వారికి కూడా అనారోగ్యం క్యాన్సర్ బారిన పడే ప్రమాదం వెంటాడుతుంది. పిల్లల్లో ఆస్తమా, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు పెరిగిపోవడానికి ఇదే ప్రధాన కారణమని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**అధికారులు ఏం చేస్తున్నారు ? :**

పట్టణాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పే కోప్టా చట్టం పేరుకే ఉంది. సిగరెట్ అమ్మకానికి లైసెన్స్ లేదు. విద్యా సంస్థలకు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అధ్వానంగా మారిన రోడ్లపై పాదయాత్ర

## - విద్యుత్ సమస్యలపై సబ్‌స్టేషన్ ముట్టడి

## - మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి:**







నాగల్‌గిద్ద మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా మారిన రోడ్లను వెంటనే నిర్మించాలని, రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర, ధర్నా నిర్వహించారు. కారముంగి నుంచి కారస్‌గుత్తి వరకు పాదయాత్ర చేపట్టి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి రైతుల పంటలను కాపాడాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజల అవసరాలను గుర్తించి నారాయణఖేడ్ నుంచి డబుల్ లైన్ రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు పలు రోడ్లను మంజూరు చేయించానన్నారు. మండలంలో నాలుగు కొత్త చెరువులను కూడా మంజూరు చేయించినట్లు తెలిపారు. తాను గతంలో మంజూరు చేయించిన రోడ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేయలేకపోతోందని విమర్శించారు. కనీసం ఇప్పటికే ఉన్న రోడ్లపై ఏర్పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలు, రైతులు నిత్యం ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా సమస్యలను విస్మరిస్తోందని విమర్శించారు. మంజూరైన రోడ్లను పూర్తి చేయకుండా, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైతులకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, సరైన సమయంలో విద్యుత్ అందక పంటలు దెబ్బతింటే వారి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను కరెంటు కోసం సబ్‌స్టేషన్ల చుట్టూ తిప్పుతోందన్నారు. మంజూరైన రోడ్లను పూర్తి చేయడంతో పాటు రోడ్లపై గుంతలను పూడ్చి ప్రజల కష్టాలను తీర్చాలని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం

**వట్టిపల్లి అక్టోబర్ 6 ప్రజా జ్యోతి**

రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన శనగ రకం చీదీజు+ 47,452 మొత్తం బస్తాలు 260 ,మరియు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వట్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఖ శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ "ఒక్క బ్యాగ్:- 25 ఎస్త్ర లు, రబీ సీజన్‌లో శనగ పంటకు మంచి డిమాండ్ ఉండటంతో పాటు, తక్కువ నీటి వనరులతో కూడా సాగు చేసుకునే అవకాశం ఉండటం వల్ల శనగ పంట రైతులకు అనుకూలమైన పంటగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం, విత్తన శుద్ధి చేయడం, సిఫారసు చేసిన సమయంలో విత్తడం, సమతుల్య ఎరువుల వినియోగం, తెగుళ్లు మరియు వ్యాధులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం ద్వారా పంటలో మంచి దిగుబడులు సాధించవచ్చని చెప్పారు".అలాగే ఆత్మ కమిటీ చైర్మన్ .కాచుర్ రావు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వస్ సర్పంచ్ మరియు కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ "రైతులు వ్యవసాయ శాఖ అధికారులు మరియు సిబ్బంది సూచనలను పాటిస్తూ, శాస్త్రీయ పద్ధతుల్లో శనగ సాగు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా విత్తనాలను సకాలంలో విత్తడం ద్వారా పంటకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు".

**ఈ కార్యక్రమంలో రవీందర్**





## వట్ పల్లి మండలం బిజిలిపూర్ .గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.

**వట్టిపల్లి అక్టోబర్ 26 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార్ గారి సహాయ నిధిగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సార్ గారి ఆదేశానుసారం లబ్దిదారులు డప్పు లక్ష్మయ్య 30000 పీరయ్య,22500 రూపాయల చెక్కులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజిలిపూర్ కాంగ్రెస్ శివశంకర్ వాడు నెంబర్లు వాడు నెంబర్లు. లింగం రజనీకాంత్ శంకర్ కుమార్ నరసింహులు మల్లేశం. సంగమేష్ శీను రాజు గోపాల్ సంగమేశ్వరశీ.వట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల విశ్వాస్ సర్పంచ్.శ్రీకాంత్ రెడ్డినాగయ్య నాగరాజు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఈ రోడ్డు ప్రమాదాలకు గకేంద్రంగా మారింది

- గత 10సంవత్సరాలనుండి రోడ్డు ప్రమాదంలో ఎందరో మరణించారు.
- ప్రసార మాధ్యమాల్లో ఎన్ని సార్లు వార్తలు రాసినా స్పందన కరవు.
- ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు భాగుచేయాలి.

**మునిపల్లి అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):**

ఈరోడు పాడై10 సంవత్సరాలైంది. ఇక్కడ ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది మరణించారు. మరెందరో అంగ వికలాంగులయ్యారు. ప్రసార మాధ్యమాల్లో ఎన్ని సార్లు వార్తలు రాసినా స్పందన లేకుండా పోతుంది. ఆ వివరాలు ఏమిటో చూద్దాం. కంకోల్ నుండి కప్పా డు ,రాయి కోడ్,ఝరాసంగం, వెళ్ళే రోడ్డు తాటి పల్లి గ్రామము నుండి కప్పా డు చౌరస్తా వరకు ఉన్న బీ టీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అక్కడక్కడ ఉన్న కాస్త తారు రోడ్డు వైపు వాహన దారులు ప్రయాణిస్తున్నారు. రోడ్డు పొడువునా కంకర రాళ్లు ,తేలడం, గుంతలు పడ్డాయి. వాటిని తప్పించి వాహనాలు చెడి పోకుండా జాగ్రత్తా వహిస్తుండటంతో, ఎవరు ఈ వైపు నుండి ఎదురుగా వస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. రాంగ్ రూట్లో వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికీ ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ప్రజలు చెపుతున్నారు. అంతే కాకుండా పలువురు అంగవైకల్యం భారిన పడుతూ దుర్భర జీవితాలను గడుపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును భాగుచేయాలని ప్రమాదాలను నివారించాలని సంబంధిత అధికారులకు ప్రజా ప్రతినిధులకు చెప్పిన సమస్య పరిష్కారం కావటం లేదనీ ప్రజలు ప్రభుత్వాన్ని ఆరోపిస్తున్నారు. పరిస్థితిని పట్టించుకోకుంటే మరెందరి జీవితాలు పాడవుతాయోనని వాహన దారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు భాగుచేయాలి, ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఫిలిం మేకర్ అవార్డు అందుకున్న మునిపల్లి మండల వాసి





**మునిపల్లి అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):**

మునిపల్లి మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మహిపాల్ ఉన్నత విద్య వీ. జశీఎ,2017 సంవత్సరంలో పూర్తిచేసుకుని తన పెద్దన్నయ్య బండారి పాండు దగ్గర ఫోటోగ్రఫీ నేర్చుకున్నాడు తన అన్న అప్పటికే ఫోటోగ్రఫీలో కీర్తిశేషులు కుసుమ ప్రభాకర్ శిష్యులు. ఫోటోగ్రఫీ వైపు ఆకర్షితుడైన మైపాల్ తన బాల్యం నుండి అన్న చిత్రీకరించే పలు ఛాయాచిత్రాలను చూసి మంత్రముగ్ధుడు అయ్యాడు వారి పెద్దన్న పదవ తరగతి 1996 విహారయాత్రలో మొదట ప్రారంభించాడు. సరదాగా ప్రారంభమైన ఈ కళ వారి రెండవ సోదరుడు బండారి సుభాష్ కూడా ఇదే రంగంలో స్థిరపడ్డాడు సదాశివపేట పట్టణంలో జయచరణ్ డిజిటల్ స్టూడియోను ప్రారంభించారు. పల్లెటూరిలో మంజీరా నది తీరాన సరదాగా అలవాటైన ఈ కళ ఈరోజు పెద్ద వ్యాపారంగా విస్తరించింది వారి సోదరులను చూసిన మైపాల్ ఉన్నత విద్యను చదువుకొని ప్రభుత్వ ఉద్యోగానికి ఎదురు చూడకుండా స్వయంగా వ్యాపారాన్ని ప్రారంభించి తమ వద్ద కొంతమంది యువతకు ఉపాధి కల్పిస్తున్నారు తనకు మాత్రం వారి పెద్దన్న బండారి పాండు మొదటి గురువు అని తెలిపారు. తనకు ఇష్టమైన వీడియోగ్రఫీ రంగంలో పలువురు గురువుల దగ్గర శిక్షణ తీసుకున్నట్లు తెలిపాడు. తెలంగాణ ఫోక్, వెడ్డింగ్, సినీమాటిక్ ఫిలిం షూటింగులో తన ప్రతిభను కనబరుస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నాడు. వారి సోదరులు సదాశివపేట పట్టణంలో ఫోటోగ్రఫీ రంగంలో స్థిరపడితే తాను హైదరాబాదులో స్థిరపడినట్లు తెలిపాడు. తన ప్రతిభను గుర్తించి ఫోటో పరివార్ ఇండియా నిర్వాహకులు రాష్ట్ర స్థాయి ఫిలిం మేకర్ అవార్డు



అందించినందుకు ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫామ్ అధ్యక్షుడు పల్లె రవి కుమార్, తెలంగాణ ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం కోశాధికారి మునగాల శైలేందర్, రాష్ట్ర ఫోక్ ఫోటోగ్రఫీ సంగం ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ఫోటో టెక్ అభిమన్య రెడ్డి, ఎడిట్ పాయింట్ ఇప్పలపల్లి రమేష్, చారి, కరిపే రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాకులపల్లిలో శని అమావాస్య మహాయజ్ఞం

## - 1108 కలశాలతో తిలతైలాభిషేకం..

## - భక్తులకు ప్రత్యేక అభిషేక సౌకర్యం

**జహీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి న్యూస్)**




ఝరాసంగం: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గంలోని ఝరాసంగం మండలం ఏడాకులపల్లి గ్రామంలో ఉన్న సప్తపురి శనిఘాట్‌లో శనిఅమావాస్య పర్వదినాన్ని పురస్కరించు కుని ఈ నెల 10వ తేదీ శనివారం శని మహా యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 1108 కలశాల తో తిలతైలాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వా హకులు తెలిపారు. తిలతై లాభిషేకానికి సంబంధించిన పూజా సామగ్రిని శనిఘాట్ నిర్వాహకులే అందజేస్తారని, బయటి నుంచి తీసుకొచ్చే పూజా సామగ్రికి అనుమతి ఉండదని పేర్కొన్నారు. భక్తులు తమ గోత్రనామా లను శనిఘాట్ వద్ద లేదా శనిఘాట్ పూజారిని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. జన్మ, అర్ధాష్టమ, అష్టమ, ద్వాదశ స్థానాల్లో శనిగ్రహ సంచారం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు సహస్ర కలశ తైలాభిషేకంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.శని మహాయజ్ఞంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించా లని నిర్వాహకులు తెలిపారు. భక్తులు స్వయంగా శనిదేవునికి అభిషేకం చేసుకునే ప్రత్యేక సౌకర్యం కూడా కల్పించి నట్లు పేర్కొన్నారు. కోహీర్ చౌరస్తా నుంచి ప్రత్యేక వాహనాలు భక్తుల సౌకర్యార్థం కోహీర్ చౌరస్తా నుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జహీరాబాద్‌కు సమీపంలోనే సప్తపురి శని ఘాట్ ఉండటంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై శనిదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఆచార్య డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్ అవగాహన సదస్సు

## - మహిళలు, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి:

## - ఎస్ఐ పుష్పలత రెడ్డి

**జహీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి న్యూస్)**

జిల్లా ఎస్పీ పారితోష్ ఆదేశాల మేరకు మహిళల భద్రత, రక్షణ, చట్టాలపై అవగాహన కల్పించేందుకు షీ టీమ్స్ ఆధ్వర్యంలో జహీరాబాద్ లోని ఆచార్య డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్-2 పుష్పలత రెడ్డి హాజరై విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాలు, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పుష్పలత రెడ్డి మాట్లాడుతూ, మహిళలు, విద్యార్థినులు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలను వేధించడం, వెంటపడటం, అసభ్య కరంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించా లని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, బ్యాంకు సమాచారం, ఓటీపీలు పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా వేధింపులకు పాల్పడినా, బెదిరింపులకు గురిచేసినా సంబంధిత ఆధారాలను




భద్రపరచి పోలీసు లకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. విద్యార్థి నులు తమకు ఎదురయ్యే సమస్యలను కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, మౌనంగా భరించకుండా సరైన సమయంలో స్పందించాలని ఎస్ఐ సూచించారు. మహిళ లపై జరిగే నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన పెరగడం అవసరమని, షీ టీమ్స్ ద్వారా మహిళలకు




భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నసీరుద్దీన్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ గౌతమి, కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించు కోవాలని నిర్వాహకులు సూచించారు.

# ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల అమ్మకాలు

## లేఅవుట్ పనులు పూర్తికాకముందే క్రయవిక్రయాలు.. అధికారుల నిర్లక్ష్యం

## మల్కాపూర్ శివారులో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ల నిర్మాణం

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కొండాపూర్ మండలం మల్కాపూర్ రెవెన్యూ శివారులో ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్కాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి మల్లేపల్లి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని సర్వే నంబర్లు 96పీ, 100పీ, 103పీలో సుమారు 22,280.63 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఒక ప్రైవేట్ ఓపెన్ లేఅవుట్, సర్వే నంబర్ 94లో సుమారు 40,830.9 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మరో వెంచర్ పనులు కొనసాగుతున్నాయి.రెండు వెంచర్లకు ప్రాథమిక అనుమతులు వచ్చినప్పటికీ, లేఅవుట్‌లో అవసరమైన మౌలిక వసతుల పనులు పూర్తికాకముందే ప్లాట్ల విక్రయాలు సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం రహదారులు, విద్యుత్, డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పార్కు స్థలాలు, గ్రీనరీ తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసి, నిర్దేశిత ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది లేఅవుట్ అనుమతి పొందాల్సి ఉంటుంది. ప్రాథమిక దశలోనే గజం రూ.27వేల నుంచి రూ.35 వేలకు గజం ధరకు ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయ్

**అనుమతి లేకుండానే ప్రహరీ గోడ?**

సర్వే నంబర్ 94లోని వెంచర్‌కు సంబంధించిన నిర్మాణ పనుల్లో భాగంగా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం సుమారు రెండు నెలలుగా కొనసాగుతున్నప్పటికీ, దీనికి ప్రత్యేక అనుమతి ఉందా? లేదా? అనే అంశంపై స్పష్టత లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పలు మార్లు ఫిర్యాదులు చేసినా, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం లేదు

**రోడ్లు పూర్తికాకముందే ప్లాట్ల విక్రయాలు**

వెంచర్లలో రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు



పూర్తికాకముందే ప్లాట్లకు హద్దులు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. లేఅవుట్ పనులు పూర్తికాకముందే ప్లాట్లన్నీ విక్రయించి నిర్వాహకులు వెళ్లిపోతే, మిగిలిన రహదారులు, డ్రైనేజీ, పార్కులు, గ్రీనరీ వంటి పనులు ఎవరు పూర్తి చేస్తారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అనుమతులకు మించి నిర్మాణాలు**

మల్కాపూర్ శివారులో లేఅవుట్లతో పాటు భవన నిర్మాణాల్లోనూ అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతుల పరిమితులు, హెచ్ఎండీఏ పరిధిలో వర్తించే నిబంధనలను పక్కనపెట్టి కొన్ని చోట్ల బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.



**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

వెంచర్లలో నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమాచారం ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు క్షేత్రస్థాయి పరిశీలన జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు తీసుకున్న లేఅవుట్లలో నిబంధనలు పాటిస్తున్నారా? ప్రాథమిక అనుమతులకే పరిమితమై పనులు సాగుతున్నాయా? తుది లేఅవుట్ అనుమతి పొందారా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.మల్కాపూర్ శివారులో కొనసాగుతున్న రెండు వెంచర్లతో పాటు అనుమతులకు మించి జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్లాట్ల కొనుగోలుదారులు నష్టపోకుండా లేఅవుట్ అనుమతులు, తుది అనుమతి, మౌలిక వసతుల స్థితిగతులను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటెంట్ స్కూల్స్‌లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక దృష్టి

### - పాఠశాలల మానిటరింగ్‌ను పటిష్టంగా నిర్వహించాలి
### - ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరుపై రోజువారీ నివేదిక ఇవ్వాలి
### - పాఠశాలలకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు
### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**

జిల్లాలోని ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కాంపిటెంట్ స్కూల్స్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానంలో నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించేలా సమగ్ర శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు, సీహెచ్ఎంలు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటెంట్ స్కూల్స్‌లో సమగ్ర శిక్షణ కార్యక్రమాల అమలు, పాఠశాలల పర్యవేక్షణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ పాఠశాలల పర్యవేక్షణను పటిష్టంగా నిర్వహించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి విద్యా బోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల అభ్యసన స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరును ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) ద్వారా క్రమం తప్పకుండా నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరుకు సంబంధించిన రోజువారీ నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.గైర్హాజరయ్యే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరై, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.వచ్చే సోమవారం నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు స్పష్టంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్ఆర్ఎస్ హాజరులో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యం ఉండకూడదని, సంబంధిత అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థి తన తరగతి స్థాయికి



అనుగుణంగా చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను ఎప్పటికప్పుడు అంచనా వేసి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.పాఠశాలల పనితీరు, విద్యార్థుల అభ్యసన ఫలితాలను నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన చోట తక్షణమే మెరుగుదల చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఎంఈఓలు, సీహెచ్ఎంలు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి రోహిణి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు, ఎంఈఓలు, సీహెచ్ఎంలు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.